నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 319 | మంగళవారం, 14 ఏప్రిల్ 2026 | పేజీలు - 8 | వెల : 3/-






## 21వ శతాబ్దం మహిళలదే

### 16న జరిగే లోక్ సభ సమావేశం చారిత్రాత్మకం

మహిళా రిజర్వేషన్లు 2029 నుంచి అమలు చేస్తాం

ఈ బిల్లుకు అన్నిపార్టీలు సహకరించాలి

నారీ శక్తి వందన సమ్మేళనంలో ప్రధాని మోదీ పిలుపు

3

మహిళా రిజర్వేషన్ చట్టంతో ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమర్పిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. వాస్తవ తెలంగాణ

## రైతుల కోసమా? దళారుల కోసమా?



ప్రజాప్రభుత్వంపై హరీష్ ఆగ్రహం

కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు

కనీసం పండిన పంటను కూడా కొనరా?

రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీష్ రావు

కోటా అయిపోయిందని కొనుగోళ్లు ఆపేస్తారా

బయట అమ్ముకుంటే నష్టపోయేది రైతులే

శనగలు, మొక్కజొన్న, వడ్లు కొనాలని డిమాండ్

4

## మిత్రుని వలీమా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు

2



## అసెంబ్లీ సీట్లలో.. మహిళా కోటా

అమలు చేయాలని రేవంత్ డిమాండ్

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలు

మహిళల కోటాను డిమిటేషన్‌తో ముడిపెట్టవద్దు

డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించాలి

ప్రధాని మోదీకి తెలంగాణ సీఎం ట్వీట్

3

## గోల్డెన్ అవర్ నిమిషాల్లోనే వైద్యం

గోల్డెన్ అవర్‌కు సర్కారు కొత్త రూపం

రోడ్డు ప్రమాద మరణాలకు చెక్

కొత్త ట్రామా కేర్ పాలసీ ఆవిష్కరణ

ప్రాణాలను కాపాడేందుకు వేగవంతమైన చర్యలు

కేవలం 8, 9 నిమిషాల్లోనే అత్యవసర వైద్య సాయం

2



## దేశంలో సమగ్ర కుల జనగణన జరగాలి

### అప్పుడే సామాజిక న్యాయం సాధ్యం :డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**వాస్తవ తెలంగాణ** జాతీయస్థాయిలో సమగ్ర కుల జనగణన జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఓబీసీఎస్ఏ) జాతీయ అధ్యక్షుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రిసెర్చ్ స్కాలర్ జీ కిరణ్‌కుమార్, డాక్టర్ వాహినిబిల్లు రచించిన ''క్యాస్ట్ సెన్సెస్ డీపెనింగ్ ఆఫ్ సోషల్ జస్టిస్'' (కుల గణన, సామాజిక న్యాయాన్ని మరింత లోతుగా అర్థం చేసుకోవడం) అనే పుస్తకాన్ని ఆదివారంనాడిక్కడి ప్రజాభవన్‌లో డిప్యూటీ సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించే జనగణనలో అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థికస్థాయిల్ని తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. పుస్తక రచయితలు మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిపాలనను బలోపేతం చేయడం, సామాజిక న్యాయాన్ని మరింత లోతుగా స్థాపించడంలో కుల లెక్కింపు ప్రాధాన్యతను ఈ గ్రంథం స్పష్టంగా ప్రతిపాదిస్తుందని తెలిపారు. అనంతరం డిప్యూటీ సీఎం బీసీ ఉపాధ్యాయులు, ప్రొఫెషనల్స్, మేధావులు, విద్యార్థుల జాయింట్ యాక్షన్ కమిటీ, ఆలిండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధులతో భేటీ అయ్యారు.కార్యక్రమంలో డి అశోక్, సురేందర్, గణేశ్, శివ, అరవింద్, లక్కీ, ప్రవీణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగని.. వార్!

మళ్లీ యుద్ధ మేఘాలు

ఏ క్షణాన ఏం జరుగుతుందోనని భయం

వార్ జోన్‌గా పశ్చిమాసియా

అమెరికా ఇరాన్ చర్చలు విఫలం

యూరోపియన్, నాటో దేశాలు దూరం దూరం

కొత్త శాంతిదూత ఎవరనేది పెద్ద ప్రశ్న

5

2

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను గజగజలాడిస్తున్నాయి. ఇస్లామాబాద్ వేదికగా సుమారు 21 గంటల పాటు సాగిన సుదీర్ఘ శాంతి చర్చలు ఎటువంటి ఫలితం లేకుండా ముగియడం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పెను సంచలనంగా మారింది.



## సౌదీకి పాక్ బలగాలు

ఇది ఇలా ఉంటే పాకిస్తాన్ ఒకవైపు శాంతి చర్చలను కొనసాగిస్తామని చెబుతూనే, మరోవైపు రక్షణ చర్యల్లో వేగం పెంచింది. విశ్లేషకుల సమాచారం ప్రకారం, పాకిస్తాన్ సౌదీ అరేబియాకు 13,000 మంది సైనికులు, అలాగే 10 నుంచి 18 వరకు ఫైటర్ జెట్ విమానాలు పంపింది. అదేవిధంగా క్షిపణీ నిరోధక వ్యవస్థను కూడా అందించినట్లు తెలుస్తోంది. ఈ చర్యలు పరిస్థితిని ఎంత తీవ్రంగా మారుస్తుందో సూచిస్తున్నాయి. ఇరాన్ క్షిపణుల కారణంగా సౌదీ భూభాగం చాలా వరకు దెబ్బతిన్నది. చమురు కేంద్రాలు దెబ్బతిన్నాయి. 1960లో జరిగిన ఒప్పందం ప్రకారమే తాము సైన్యం, యుద్ధవిమానాలను సౌదీకి పంపినట్లుగా పాకిస్తాన్ చెబుతోంది.

వాస్తవ తెలంగాణ :


# ఎండలో రేషన్ కోసం ఎదురుచూస్తున్న ప్రజల పక్షాన నిలిచిన కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి






**జిన్నారం,బొల్లారం,వాస్తవ తెలంగాణ న్యూస్:** బొల్లారం జిహెచ్ఎంసి 272 డివిజన్ కొత్త బస్టాప్ సమీపంలోని రేషన్ షాప్ వద్ద ప్రజలు పడుతున్న ఇబ్బందులపై బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చొరవ చూపారు.రేషన్ బియ్యం కోసం ప్రజలు ఎండలో సుదీర్ఘ వరుసలో నిలబడటాన్ని గమనించిన ఆనంద్ కృష్ణారెడ్డి,షాప్ ఇంకా తెరవకపోవడంపై డీలర్‌కు ఫోన్ చేశారు. ఎంతో మంది ప్రజలు ఈ ఎండలో ఇబ్బంది పడుతున్నారు, మీరు వెంటనే వచ్చి షాప్ తెరవాలి అని కోరారు. అంతేకాకుండా, ఎండాకాలం దృష్ట్యా ప్రజల సౌకర్యార్థం ఉదయం 6:00 గంటలకే షాపును ప్రారంభించాలని డీలర్‌కు విజ్ఞప్తి చేశారు.ఎండలో నిలబడి నీరసించిపోయిన ప్రజలను చూసి చలించిపోయిన ఆయన, వెంటనే అక్కడ ఉన్న వారికి మంచినీళ్లు, చల్లని మజ్జిగ పంపిణీ చేశారు. ప్రజలకు ఎక్కడ కష్టం వచ్చినా నేనున్నానంటూ ముందుండే మీలాంటి వ్యక్తికి ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని అక్కడ ఉన్న స్థానికులు, మహిళలు ఆనంద్ కృష్ణారెడ్డిని మనస్ఫూర్తిగా దీవించారు.

# మిత్రుని వలీమా కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో నిర్వహించిన ఎజాస్ కుమారుడు సయ్యద్ అకీప్ జిషాన్ వివాహం యొక్క వలీమా డిన్నర్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి రాజు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, వారి ఆతిథ్యాన్ని స్వీకరించారు. వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన పులిమామిడి రాజు, కార్యక్రమానికి హాజరైన అతిథులతో ముచ్చటిస్తూ, స్థానిక ప్రజలతో సత్సంబంధాలను కొనసాగించారు.ఈ కార్యక్రమంలో మిత్రులు షకీల్, ఫహీం, ఏజాస్, విష్ణు, నర్సింలు, అనిల్, గుణాకర్ పలువురు కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు పాల్గొని వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

# పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి సహకరిద్దాం

## అమ్మ కృపాకటాక్షాలతో ముందుకు వెళ్దాం సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

**జిన్నారం వాస్తవ తెలంగాణ న్యూస్** జిన్నారం మున్సిపల్ కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి సహకరించాలని సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను కలిసి నిర్మాణానికి సంబంధించిన వివరాలను తెలియజేసి సహకారం కోరారు. ఈ సందర్భంగా స్పందించిన గోవర్ధన్ రెడ్డి దేవాలయ నిర్మాణానికి అవసరమైన గ్రానైట్ ఖర్చులను తన సొంత నిధులతో పూర్తిగా భరిస్తానని వెల్లడించారు. ఆలయం పూర్తయ్యే వరకు అన్ని విధాలుగా అండగా ఉంటానని, అవసరమైన సహాయం అందిస్తానని స్పష్టం చేశారు. దేవాలయ నిర్మాణం ఆధ్యాత్మిక కార్యక్రమమని, ఇటువంటి పనుల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోజిరెడ్డి, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, బ్రహ్మేంద్ర గౌడ్ మోహన్, లింగం ,భాస్కర్, శేఖర్, తోటనరసింహారావు, జోగు వెంకటేష్, మల్లేష్, లక్ష్మినారి, దుర్గయ్య,భూములు,గోపాల్ , ఎల్లయ్య,నర్సింలు, శివరాజు పాల్గొన్నారు.

# చీర్యాలా లక్ష్మీ నరసింహ స్వామి 18వ వార్షిక బ్రహ్మోత్సవాలు. పాల్గొన్నా ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్లారెడ్డి.. పాల్గొన్నా నాగారం బి ఆర్ ఎస్ నాయకులు

**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి 18వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో మొదటి రోజు నవ కళాశాభిషేకం విశ్వక్సేన పూజ అగ్ని ప్రతిష్టతో శ్రీ సుదర్శన నారసింహ హోమం వేద పండితుల మంత్రోచ్ఛరణ తో ఆలయ ఫౌండర్ ఢ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ చేతులమీదుగా ఈ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి, బ్రహ్మోత్సవాలలో మాజీ మంత్రివర్యులు మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ లకు ఆలయ ఫౌండర్ ఢ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేదపండితుల తో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలతో ఘనంగా ఆశీర్వచనం అందజేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని మొదటిసారి లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకోగానే ఎంపీ టికెట్ వచ్చిందని ఘనవిజయం సాధించానని తదుపరి మంత్రిని కూడా అయ్యానని ఈ లక్ష్మీనరసింహస్వామి రాజకీయ నాయకులకు కూడా కొంగుబంగారమని కల్పొచ్చే దేవుడని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహ వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించదలచినమని జిల్లాల నుంచే కాదు కొన్ని రాష్ట్రాల నుంచి కూడా స్వామివారి భక్తులు విచ్చేస్తున్నారని మన యొక్క చీర్యాల లక్ష్మీ నరసింహ స్వామి చరిత్ర దేశమంతా పాకిందని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీహరి వెంకటేష్ ,మాధురి వెంకటేష్, సుధాకర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ వర్డ్ సభ్యులు చిన్నం రాజు సాయినాథ్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి, కందిడీ శ్రీకాంత్ రెడ్డి,శ్రీనివాస్, విఘ్నేష్ తదితరులు పాల్గొన్నారు.





# గోల్డెన్ అవర్

## నిమిషాల్లోనే వైద్యం

- గోల్డెన్ అవర్‌కు సర్కారు కొత్త రూపం
- రోడ్డు ప్రమాద మరణాలకు చెక్
- కొత్త ట్రామా కేర్ పాలసీ ఆవిష్కరణ
- ప్రాణాలను కాపాడేందు వేగవంతమైన చర్యలు
- కేవలం 8, 9 నిమిషాల్లోనే అత్యవసర వైద్య సాయం



**హైదరాబాద్, వాస్తవ తెలంగాణ** రోడ్డు ప్రమాదాల వల్ల ఏటా వేల సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో, క్షతగాత్రులను రక్షించేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అత్యవసర సమయాల్లో ప్రాణాలను కాపాడే 'గోల్డెన్ అవర్' ప్రాముఖ్యతను గుర్తించి, కొత్త ట్రామా కేర్ పాలసీని ఆవిష్కరించింది. ఈ విధానం ద్వారా ప్రమాదం జరిగిన వెంటనే స్పందించే కాలాన్ని ప్రస్తుతమున్న 1315 నిమిషాల నుండి 89 నిమిషాలకు తగ్గించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త పాలసీలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు అంచెల ట్రామా సెంటర్ల నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయనున్నారు. నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, పోలీస్ శాఖ సమన్వయంతో, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే 'బ్లాక్ స్పాట్స్' ను గుర్తించి, ఆయా ప్రాంతాలకు సమీపంలోనే వ్యూహాత్మకంగా ట్రామా సెంటర్లను నిర్మిస్తారు. దీనివల్ల ప్రమాదం జరిగిన అతి తక్కువ సమయంలోనే బాధితులకు వైద్యం అందుతుందని మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్ వివరించారు. వ్యవస్థా స్థాయి మార్పులతో పాటు, చికిత్సా విధానాలలో ప్రామాణిక ప్రోటోకాల్స్‌ను కూడా ఈ పాలసీలో పొందుపరిచారు. అత్యవసర వైద్య సేవల వ్యవస్థను పటిష్టం చేయడం ద్వారా మరణాల రేటును గణనీయంగా తగ్గించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా హైవేల వెంబడి హైరిస్క్ కారిడార్లలో ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రయాణికులకు భద్రత చేకూరుతుంది.

# 21వ శతాబ్దం.. మహిళలదే



## 16న జరిగే లోక్ సభ సమావేశం చారిత్రాత్మకం

- మహిళా రిజర్వేషన్లు 2029 నుంచి అమలు చేస్తాం
- ఈ బిల్లుకు అన్నిపార్టీలు సహకరించాలి
- నారీ శక్తి వందన సమ్మేళనంలో ప్రధాని మోదీ పిలుపు

**వాస్తవ తెలంగాణ :** మహిళా రిజర్వేషన్ చట్టంతో ముడిపడిన సవరణ బిల్లు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల ముందుకు వస్తోందని, రిజర్వేషన్ బిల్లు మహిళలకు సమర్పిస్తున్నామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 21వ శతాబ్దంలో అతి కీలకమైన నిర్ణయం తీసుకోబోతున్నామని, పార్లమెంటు కొత్త చరిత్రను లిఖించేందుకు చేరువలో ఉందని చెప్పారు. ఢిల్లీలో సోమవారం జరిగిన నారీ శక్తి వందన సమ్మేళనం కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడుతూ, మహిళా సాధికారత చట్టాన్ని 2029 నాటి వరకు కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్లు వస్తున్నట్లు తెలిపారు. 2029 డెడ్‌లైన్‌ను దృష్టిలో పెట్టుకున్నామని, దీనిలో భాగంగానే ఏప్రిల్ 16వ తేదీ నుంచి మహిళా సాధికారత చట్టం గురించి పార్లమెంట్ లో చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. పరస్పర సహకారం, పార్టిసిపేషన్‌తో ఈ పని నిర్వహించాలని తమ అభిమతమని, ఈసారి కూడా ప్రతి ఒక్కరి సమష్టి కృషితో సభాగౌరవం సమున్నత శిఖరాలకు చేరుకోబోతుందని అన్నారు. ప్రతి ఒక్కరి కృషిని దృష్టిలో పెట్టుకుని మహిళా సాధికార బిల్లుకు ఆమోదం జరిగేలా చూడాలన్నారు. దేశంలోని ప్రతి మహిళ సంతోషపడుతుందని, ప్రతి మహిళకు లబ్ధి చేకూరుతుందన్నారు.

### 21వ శతాబ్దం మహిళలదే..

నారీ శక్తి వందన్ అభినియం యాక్ట్ రూపకల్పన 21వ శతాబ్దంలోనే అత్యంత కీలకమైన అంశమన్నారు. కొత్త చరిత్ర సృష్టించేందుకు పార్లమెంట్ వేదిక కానున్నదని, గత విజన్‌ను దృష్టిలో పెట్టుకుని, భవిష్యత్తు ఆశయాలను తీర్చనున్నట్లు ఆయన చెప్పారు. మన దేశంలో పంచాయతీ రాజ్ వ్యవస్థలన్నీ మహిళల నాయకత్వానికి అసాధారణ వేదికలయ్యాయన్నారు. ప్రసంగాలతో చైతన్యపరచడానికి ఇక్కడకు రాలేదని, ఈ దేశ మహిళల ఆశీర్వాదం తీసుకునేందుకు ఇక్కడకు వచ్చినట్లు ప్రధాని చెప్పారు. భారతీయ మహిళలు ఈ దేశానికి ఎంతో మేలు చేశారన్నారు. ప్రజాస్వామ్య విధానంలో మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని కొన్ని దశాబ్దాలుగా అందరూ అనుకున్నారని, 2023లో నారీశక్తి వందన్ అభినియం బిల్లును అన్ని పార్టీలు ఏకపక్షంగా ఆమోదించాయన్నారు. 2029 నాటికి మహిళా కోటా బిల్లును అమలు చేయాలన్న అభిప్రాయాన్ని ప్రతిపక్షంగా గట్టిగా గతంలో వ్యక్తం చేసిందని, అయితే ఆ బిల్లుపై సుదీర్ఘమైన రీతిలో చర్చలు జరగాలని, సహకారం, భాగస్వామ్యం కూడా ఉండాలని ప్రధాని మోదీ తెలిపారు. నిర్ణయాత్మక అంశాల్లో మహిళ భాగస్వామ్యం పెరిగితే, వ్యవస్థలో మార్పు వేగంగా ఉంటుందని అధ్యయనాలు వెల్లడించినట్లు ఆయన పేర్కొన్నారు. జల జీవన్ మిషన్‌లో మహిళల పాత్ర ప్రశంసనీయమన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టం అమలుతో చిరకాల స్వప్నాల సాకారంతో పాటు భవిష్యత్ సంకల్పాలు నెరవేరుతాయని అన్నారు. సామాజిక న్యాయం కేవలం పురుషుల వల్ల మాత్రమే కాదని, భారత ప్రజాస్వామ్యాన్ని మహిళలు మరింత బలోపేతం చేస్తారని అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుతో లింగ సమానత్వం, సామాజిక న్యాయం సాకారమవుతుందని పేర్కొన్నారు.

# అసెంబ్లీ సీట్లలో.. మహిళా కోటా

## అమలు చేయాలని రేవంత్ డిమాండ్



- మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ వేర్వేరు అంశాలు
- మహిళల కోటాను డిలిమిటేషన్‌తో ముడిపెట్టవద్దు
- డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించాలి
- ప్రధాని మోదీకి తెలంగాణ సీఎం ట్వీట్

**వాస్తవ తెలంగాణ :** అసెంబ్లీ సీట్లలో మహిళా కోటా వెంటనే అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ పేరుతో డీలిమిటేషన్‌ని ముందుకు తేవొద్దని సూచించారు. డీలిమిటేషన్ పై కేంద్రం తీరు సరైనది కాదని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్, లోక్‌సభ డీలిమిటేషన్ వేర్వేరు అంశాలని ప్రస్తావించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. జనాభా ఆధారిత డీలిమిటేషన్‌పై ఆందోళనలు చేయొద్దని అన్నారు. దక్షిణ, చిన్న రాష్ట్రాలకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డీలిమిటేషన్ తాత్కాలిక రాజకీయ లాభమని, కానీ దేశానికి తీరని నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. జాతీయ ప్రయోజనం.. పార్టీ ప్రయోజనాల కంటే ముఖ్యమైనదని చెప్పారు. పోరాటా విధానానికి ప్రత్యామ్నాయాలు పరిశీలించాలని సూచించారు. డీలిమిటేషన్‌పై అన్ని పార్టీలతో చర్చించి కేంద్ర ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

# రైతుల కోసమా? దళారుల కోసమా?

## ప్రజాప్రభుత్వంపై హరీష్ ఆగ్రహం

- కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు
- కనీసం పండిన పంటను కూడా కొనరా?
- రేవంత్ రెడ్డిని నిలదీసిన హరీష్ రావు
- కోటా అయిపోయిందని కొనుగోళ్లు ఆపేస్తారా
- బయట అమ్ముకుంటే నష్టపోయేది రైతులే
- శనగలు, మొక్కజొన్న వడ్లు కొనాలని డిమాండ్

**వాస్తవ తెలంగాణ :** కరెంటు ఇవ్వరు, రైతుబంధు వేయరు, బోనస్ ఇవ్వరు, పండిన పంటను మద్దతు ధరకు కొనరు.. మీ ప్రభుత్వం రైతుల కోసమా? లేక కాంట్రాక్టర్లు, దళారుల కోసమా? అని బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ప్రశ్నించారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి జొన్నలు, సన్ ఫ్లవర్, వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. సంగారెడ్డి నియోజకవర్గం సదాశివపేట రైతు సేవా కేంద్రంలోని శనగల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆయన సందర్శించారు. కోటా అయిపోయిందంటూ కొనుగోళ్లు నిలిపివేయడంతో వారం రోజులుగా అక్కడే పడిగాపులు కాస్తున్న రైతుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఎందుకు కొనుగోలు చేయడం లేదని అధికారులను నిలదీశారు. హరీశ్ రావు వెంట సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ... ఏటిగడ్డ సంఘం తదితర గ్రామాల రైతులు తమ శనగలు కొనడం లేదని మా దృష్టికి తీసుకురావడంతో, ఇక్కడి డీసీఎంఎస్ సెంటర్ కు వచ్చామని తెలిపారు. రైతులను, నిర్వాహకులను అడిగితే కోటా అయిపోయిందని చెబుతున్నారని పేర్కొన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం రైతులకు విత్తనాలు, ఎరువులు ఇవ్వలేకపోతుందాని తెలిపారు. సకాలంలో రైతుబంధు ఇవ్వక పోగా.. కనీసం పండిన పంటను మద్దతు ధరకు కొనే పరిస్థితిలో కూడా లేదని. ఇది ముమ్మాటికీ రైతు వ్యతిరేక ప్రభుత్వమని మండిపడ్డారు. ముఖ్యమంత్రి, మంత్రులు గల్లీకి తక్కువ.. ఢిల్లీకి ఎక్కువ అన్నట్లుగా తయారయ్యారని హరీశ్‌రావు విమర్శించారు. గాలి మోటార్లలో తిరుగుతూ కేరళ, ఢిల్లీ పర్యటనల్లో ఉన్న బిజీలో వారికి రైతుల కష్టాలు పట్టడం లేదని విమర్శించారు. భూమి మీద తిరుగుడు తక్కువైపోయి గాలి మోటార్ల తిరుగుడు ఎక్కువైపోయిందన్నారు. సదాశివపేటలో కొత్తగా శనగలు కొనకపోగా, ఇప్పటికే కొన్న శనగలను కూడా బిల్లులు కావడం లేదని బస్తాలు ఖాళీ చేసి రైతులకే వెనక్కి ఇచ్చేస్తున్నారని మండిపడ్డారు. వారం రోజుల నుంచి పడిగాపులు కాస్తున్నామని మొగలయ్య లాంటి




రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మొద్దు నిద్ర వీడాలని సూచించారు. మార్కెటింగ్ శాఖ మంత్రి, సివిల్ సప్లైస్ మంత్రి, ముఖ్యమంత్రి ఎక్కడికి పోయారని హరీశ్‌రావు ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంకా 60 వేల క్వింటాళ్ల శనగలు రైతుల దగ్గర ఉన్నాయి. వెంటనే రూ. 5870 మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలన్నారు. లేదంటే రైతులు బయట అమ్ముకుని క్వింటాల్ కు రూ. 1000 చొప్పున, ఎకరానికి పది వేల రూపాయలు నష్టపోతారని అన్నారు. రాష్ట్రంలో 11 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పండితే, సగం కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం కాలేదని తెలిపారు. సంచులు లేవని, టోకెన్లు ఆపేశారని చెబుతున్నారన్నారు. మద్దతు ధర రూ. 2400 ఉంటే రూ. 16001700 కే అమ్ముకుని రైతులు మోసపోతున్నారని తెలిపారు. జొన్నల కొనుగోలుపై ప్రభుత్వం ఇంతవరకు నిర్ణయమే తీసుకోలేదని అన్నారు.

## ఘట్కేసర్ సర్కిల్ లో మల్లారెడ్డి సుడిగాలి పర్యటనలో అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్, చలివేంద్రం, రైల్వే బ్రిడ్జి పనుల పరిశీలనా...









**గట్కెసర్ సర్కిల్ వాస్తవ తెలంగాణ న్యూస్/** చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులు మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మున్సిపాలిటీ కేంద్రంలోని బస్టాప్ దగ్గర మల్లారెడ్డి సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలి వేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోన్నారు.మరియు అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ మ్యాచ్ మేడ్చల్ నియోజకవర్గం కీసర మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ ప్రీమియర్ లీగ్ (ఆప్లా) ఫైనల్ మ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గోని మ్యాచ్ ప్రారంభించారు. ఘట్కేసర్ లోని రైల్వే బ్రిడ్జి పనుల పరిశీలన మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ ఘట్కేసర్ సర్కిల్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో మాజీ మంత్రివర్యులు మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి ని ఘట్కేసర్ లోని రైల్వే వంతెన నిర్మాణ పనులు ఆగిపోవడంతో వారం రోజుల క్రితం ఎమ్మెల్యే శాసనసభ లో ఈ విషయాన్ని లేవనెత్తిన ప్రభుత్వం దగ్గర నుండి స్పందన లేకపోవడంతో ఎమ్మెల్యే ని బిఆర్ఎస్ పార్టీ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్ పలుగుల మాధవ రెడ్డి జేఏసీ కన్వీనర్ మారం లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి బ్రిడ్జి నిర్మాణ పనులు ఆగిపోయిన విషయాన్ని మల్లారెడ్డి కి వివరించి మీరు ఇంతకు ముందు ఇచ్చిన డబ్బులతో నె ఇంతవరకు వంతెన పనులు జరిగాయని ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులు రాకపోవడంతో కాంట్రాక్టు పనులు ఆపి వేయడం జరిగిందని తమరు పెద్ద మనసుతో మిగిలిపోయిన పనులకు తమరు కాంట్రాక్ట్ కి సాయం చేసినట్లయితే పనులు పూర్తయితాయని ప్రజలు పడుతున్న బాధలను ఇబ్బందులను దూరం చేసిన వారు అవుతారని ఇక్కడి ప్రజలు మీకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని మల్లారెడ్డి కి విన్నవించడంతో మల్లారెడ్డి సానుకూలంగా సంబంధించి వెంటనే కాంటాక్ట్ తో మాట్లాడి మిగిలిపోయిన పనులకు తాను డబ్బులు ఇస్తానని చెప్పడంతో కాంట్రాక్ట్ వెను వెంటనే ఘట్కేసర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కి రావడం జరిగింది. త్వరలో పనులు మొదలు పెడతానని కాంట్రాక్టర్ సత్తిరెడ్డి ఎమ్మెల్యే కి మరియు నాయకులకు ముందు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వేం పడుతున్న బాధలను ఇబ్బందులను కనికరించి మిగిలిపోయిన వంతెన పనులకు తన సొంత డబ్బులు ఇవ్వడానికి ముందుకు వచ్చిన మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కి ఘట్కేసర్ ప్రజల తరఫున భారత రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఘట్కేసర్ ఐక్య కార్యాచరణ కమిటీ. యువజన సంఘాలు. అన్ని కుల సంఘాల నాయకులు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. రైల్వే వంతెన పనులు త్వరలో ప్రారంభమవుతాయని నాయకులు సంతోష వ్యక్తపరిచారు.

## తారా కళాశాలలో మహనీయుల జయంతి ఉత్సవాలు




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లాతారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డిలో ఎన్ఎస్ఎస్ విభాగాలు మరియు జీవశాస్త్ర విభాగము ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ అధ్యాపకులు ప్రొఫెసర్ విజయ ,డాక్టర్ సదయకుమార్, డాక్టర్ జోష్న మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధునిక భారత నిర్మాత అని, అస్పృశ్యత, అంటరానితనాలకు వ్యతిరేకంగా పోరాడి అణగారిన వర్గాల అభివృద్ధికి కృషి చేసిన మహనీయులని తెలిపినారు. స్త్రీల విద్యాభివృద్ధికి ప్రత్యేక పాఠశాలను నిర్మించి, ఆనాటి సమాజంలో ఉన్న దురాచారాలకు వ్యతిరేకంగా సామాజిక నిర్మాణానికి కృషి చేసిన మహానుభావులు మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపినారు. అదేవిధంగా అట్టడుగు స్థాయి నుంచి వచ్చి అణగారిన వర్గాల






అభివృద్ధికి నిరంతరము కృషిచేసి, భారత రాజకీయ రంగంలో 30 సంవత్సరాల కు పైగా పనిచేసి, భారత దేశ అభివృద్ధికి కృషి చేసిన మహానుభావులు బాబు జగ్జీవన్ రామ్ అని తెలిపినారు. స్వాతంత్రానికి ముందు సాయుధ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, జమీందారులు మరియు నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి అసువులు బాసిన మొదటి తెలంగాణ ఉద్యమకారులు దొడ్డి కొమరయ్య అని తెలిపినారు. వీరందరూ సమాజ అభివృద్ధికి, సమాజంలోని అట్టడుగు వర్గాలు, నిన్న వర్గాల అభివృద్ధికి కృషి చేయడమే కాకుండా అస్పృశ్యత, అంటరానితనము వంటి వాటికి వ్యతిరేకంగా పోరాడిన మహానుభావులు అని తెలిపినారు. నేటి యువత వీటిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగినప్పుడే సమ సమాజము నిర్మించబడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, డాక్టర్ జోష్నా, ఉమామహేశ్వరి , కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము తదితరులు పాల్గొన్నారు.



# ఆగని.. వార్!

## మళ్లీ యుద్ధ మేఘాలు

- వార్ జోన్‌గా పశ్చిమాసియా
- అమెరికా - ఇరాన్ చర్చలు విఫలం
- యూరోపియన్, నాటో దేశాలు దూరం దూరం
- కొత్త శాంతిదూత ఎవరనేది పెద్ద ప్రశ్న

పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ మేఘాలు ప్రపంచ దేశాలను గజగజలాడిస్తున్నాయి. ఇస్లామాబాద్ వేదికగా సుమారు 21 గంటల పాటు సాగిన సుదీర్ఘ శాంతి చర్చలు ఎటువంటి ఫలితం లేకుండా ముగియడం ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పెను సంచలనంగా మారింది. అగ్రరాజ్యం అమెరికా మొండితనం ఒకవైపు, ఇరాన్ పంతం మరోవైపు వెరసి.. ప్రపంచం మరో భారీ ఆర్థిక సంక్షోభం అంచున నిలబడింది. కావాల్సింది శాంతి.. యుద్ధం కాదంటున్న ప్రపంచ దేశాలు శాంతి చర్చల వైపు మాత్రం అడుగులు వేయడం లేదు.. యావత్ మానవాళి శాంతి దూత కోసం వెయి కళ్లతో ఎదురు చూస్తున్నారు.. మరి ఈ యుద్ధాన్ని ఆపే శాంతి దూత ఎవరో కాలమే చెప్పాలి.

వాస్తవ తెలంగాణ :

### సౌదీకి పాక్ బలగాలు

ఇది ఇలా ఉంటే పాకిస్తాన్ ఒకవైపు శాంతి చర్చలను కొనసాగిస్తామని చెబుతూనే, మరోవైపు రక్షణ చర్యల్లో వేగం పెంచింది. విశ్లేషకుల సమాచారం ప్రకారం, పాకిస్తాన్ సౌదీ అరేబియాకు 13,000 మంది సైనికులు, అలాగే 10 నుంచి 18 వరకు ఫైటర్ జెట్ విమానాలు పంపింది. అదేవిధంగా క్షిపణీ నిరోధక వ్యవస్థను కూడా అందించినట్లు తెలుస్తోంది. ఈ చర్యలు పరిస్థితిని ఎంత తీవ్రంగా మారుస్తుందో సూచిస్తున్నాయి. ఇరాన్ క్షిపణుల కారణంగా సౌదీ భూభాగం చాలా వరకు దెబ్బతిన్నది. చమురు కేంద్రాలు దెబ్బతిన్నాయి. 1960లో జరిగిన ఒప్పందం ప్రకారమే తాము సైన్యం, యుద్ధవిమానాలను సౌదీకి పంపినట్లుగా పాకిస్తాన్ చెబుతోంది.

### మళ్లీ యుద్ధం ప్రారంభమైతే

ప్రపంచదేశాలు ఎటువైపు ఇక యుద్ధం మళ్లీ ప్రారంభమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావం పడే అవకాశం ఉంది. ముఖ్యంగా హోర్ముజ్ జలసంధి ద్వారా జరిగే చమురు రవాణా అంతరాయం కలిగితే, ఆయిల్ ధరలు ఒక్కసారిగా పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే కొన్ని యూరప్ దేశాలు ఇరాన్‌కు మద్దతుగా మాట్లాడుతున్నాయి. "యుద్ధం మాకు అవసరం లేదు" అని స్పష్టంగా చెప్పుతున్నాయి. నాటో దేశాల నుంచి కూడా పూర్తి స్థాయి మద్దతు లభించకపోవడంతో అమెరికా ఒత్తిడిని పెంచే ప్రయత్నంలో ఉంది. టోల్ చెల్లించకుండా వెళ్లే చమురు నౌకలను అడ్డుకోవాలని ఆదేశాలు జారీ చేయడం మరో ఉద్రిక్తతకు దారితీసింది. దీంతో చాలా దేశాలు తమ ఆయిల్ షిప్పులకు రక్షణగా నౌకాదళాలను పంపిస్తున్నాయి. ఈ చర్యలు ఆయా దేశాలపై ఆర్థిక భారం పెంచే అవకాశం ఉంది.

### ఒక్కో దేశం ఒక్కోమాట

ఈ పరిణామాల నేపథ్యంలో ప్రపంచ దేశాలు తలోదిక్కుగా మారుతున్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు శాంతి...ఈ రెండింటి మధ ప్రపంచం చిక్కుకుంది. సాధారణ ప్రజలపై దీని ప్రభావం మరింత తీవ్రమవుతుంది. ధరలు పెరగడం, ఆర్థిక అస్థిరత, భద్రత సమస్య సామాన్యుల జీవన విధానాన్ని ప్రభావితం చేస్తాయి. శాంతిధూత ఎవరు ప్రస్తుతం అత్యవసరంగా కావలసింది శాంతి చర్చలకు పునాది వేయగ నాయకత్వం. ఎవరు ముందుకు వచ్చి ఈ ఉద్రిక్తతలను తగ్గిస్తారు? ఎవరు ప్రపంచానికి శాంతి దారి చూపిస్తారు? అన్న ప్రశ్నలు ఇప్పుడు అంద ముందున్నాయి. పశ్చిమాసియాలో మొదలైన ఈ సంక్షోభం ప్రపంచవ్యాప్తంగా ప్రభావం చూపే ముందు, శాంతి సాధన దిశగా చర్యలు తీసు వాల్సిన అవసరం మరింత పెరిగింది.


## రాంపల్లి దయారా వెంకులగుట్ట హేమాద్రి వెంకటేశ్వర స్వామి కి శ్రేయోభిలాషి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో భారీగా కానుకలు..

### పాల్గొన్నా నాగారం బీజేపీ ఉపాధ్యక్షులు కర్రా వెంకటేశ్వరవ్ పటేల్...




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా నాగారం డివిజన్ కీసర మండలం లోని వెంకులోనిగుట్ట రాంపల్లి దాయరా లో స్వయంబుగా పుట్టలోనుండి వెలుపడినటువంటి శ్రీ హేమాద్రి వెంకటేశ్వర స్వామివారి విగ్రహ ప్రతిష్టాపన మే నెలలో 7,8,9,న జరుగుతున్న శుభతరుణంలో నాగారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు కర్రా వెంకటేశ్వరవ్ పటేల్ మరియు మిత్రా బృందం కలిసి శ్రేయోభిలాషి సేవ ట్రస్ట్ తరుపున స్వామి వారికి కృష్ణశిల రాయితో చేసిన శంకు, చక్ర, నామాలతో పాటు ఆవులకు గరుక స్తంభం కూడా ఇవ్వడానికి ఎస్ ఎస్ టి సంస్థ వ్యవస్థాపక చైర్మన్ శ్రీ విష్ణు జగతి గారు ఒప్పుకొని ఇవ్వడానికి నిర్ణయించుకున్న శుభసందర్భంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ లో గల అల్లాగడ్డ శ్రీ మారుతీ శిల్పకల మందిరం శిల్పి వీరాభాస్కరాచారి కి అడ్వాన్స్ గా కొంత అమౌంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విష్ణు జగతి తో పాటు ఎస్ ఎస్ టి సభ్యులు నాగారం డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు కర్ర వెంకటేశ్వరవ్ పటేల్,ఇందూరి తిరుపతి పాల్గొన్నారు. అలాగే శ్రీ హేమాద్రి వెంకన్న స్వామి వారికి ఎస్ ఎస్ టి సంస్థ తరుపున ఒక గిరి ఆవు మరియు ఒంగోలు అవుదుడను మారియు కోడెను గుడి ట్రస్ట్ సభ్యులకు అందచేయడం జరిగింది.

## లవ్ జిహాద్ కేసుపై బండి సంజయ్ ఘాటు స్పందన



హైదరాబాద్, ఏప్రిల్13 **వాస్తవ తెలంగాణ :**నాసిక్‌లో జరిగిన 'లవ్ జిహాద్' ఆరోపణల కేసు నేపథ్యంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రంగా స్పందించారు. హైదరాబాద్ ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగుల భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఈ మేరకు బండి సంజయ్ కుమార్ ఓ ప్రకటన విడుదల చేశారు. దేశవ్యాప్తంగా, ముఖ్యంగా ఐటీ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులపై మతపరమైన ఒత్తిళ్లు, వేధింపులు, రహస్య నెట్‌వర్క్‌ల ప్రభావం ఉండకూడదని తెలిపారు. హైదరాబాద్‌లో లక్షలాది మంది ఐటీ ఉద్యోగులు ఉన్నందున వారి పని వాతావరణం కేవలం కెరీర్ అభివృద్ధికి మాత్రమే పరిమితం కావాలని పేర్కొన్నారు.

**ఉద్యోగుల భద్రతపై ఆందోళన..**

ఉద్యోగులు కార్యాలయాల్లో స్వేచ్ఛగా, భద్రతతో పనిచేసే వాతావరణం ఉండాలని బండి సంజయ్ కుమార్ సూచించారు. ఏ రకమైన ఒత్తిడి, వేధింపులు, దోపిడీకి అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేశారు. అలాగే, బాధితులు ఒంటరిగా ఉండకుండా వారికి తగిన రక్షణ, మద్దతు అందించాలని సూచించారు.

**సోషల్ మీడియా ప్రస్తావన..**

పలువురు ఉద్యోగులు ఇప్పటికే కార్యాలయాల్లో జరిగిన అనుభవాలను సోషల్ మీడియాలో పంచుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ హెచ్చరిక సంకేతాలను ప్రభుత్వం, కంపెనీలు నిర్లక్ష్యం చేయకూడదని సూచించారు.

**కంపెనీల బాధ్యత..**

ఐటీ కంపెనీల యాజమాన్యాలు, హెచ్‌ఆర్ విభాగాలు ఉద్యోగుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని బండి సంజయ్ కుమార్ కోరారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా, వేగంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. నాసిక్ కేసు నేపథ్యంలో వచ్చిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఐటీ రంగ భద్రతపై చర్చను మరింత పెంచాయని తెలిపారు. ఉద్యోగుల రక్షణ, కార్యాలయాల్లో పారదర్శకత, ఫిర్యాదు వ్యవస్థ బలోపేతం వంటి అంశాలు ఇప్పుడు కీలకంగా మారాయని పేర్కొన్నారు.



ఫైల్ ఫోటో..



# డర్టీ పొలిటిక్స్

## నిధుల కోసం మంత్రుల కాళ్లు మొక్కాలా?

- సీనియర్ లీడర్‌ని.. నాకే ఇన్ని ఇబ్బందులా?
- మంత్రులెవరూ ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు
- ముఖ్యమంత్రికి చెప్పినా పట్టించుకోవడం లేదు
- సిద్ధాపూర్ రిజర్వాయర్ విషయంలో సీరియస్ నిర్ణయం
- చావైనా బతుకైనా తేల్చుకుంటానన్న పోచారం శ్రీనివాస్‌రెడ్డి
- మాజీ స్పీకర్‌కు అవమానం అంటూ రాజకీయ వర్గాల్లో చర్చ

ఒకప్పుడు చక్రం తిప్పిన సీనియర్ రాజకీయ నేత, మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడిగా, కీలక నిర్ణయాల్లో భాగస్వామిగా ఉన్న ఆయన 2023 ఎన్నికల అనంతరం కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను పార్టీ మారాలని నిర్ణయం తీసుకున్నట్లు అప్పట్లోనే తన కేడర్‌కు వివరించారు. అయితే, ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. నిధుల కోసం మంత్రుల కాళ్లు మొక్కాలా? అని ఆయన ప్రశ్నించారు. నిధుల కోసం తాను పడుతున్న ఇబ్బందులను బహిరంగంగానే వెల్లడించారు. సిద్ధాపూర్ రిజర్వాయర్ నిధులకోసం అధికారుల వద్ద పోచారం శ్రీనివాస్ రెడ్డి తన ఆవేదనను వెళ్లగక్కడం వైరల్ అవుతోంది. తాను సీనియర్ ఎమ్మెల్యేనని, ఇప్పుడు కొత్తగా ఎమ్మెల్యే అయిన వాడ్ని కాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి, నిధుల కోసం ఎమ్మెల్యేలంతా మంత్రుల కాళ్లు పట్టుకోవాలా? అంటూ 77 ఏళ్ల ఈ సీనియర్ నేత వాపోయారు. తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దాదాపు 20 సార్లు ఫోన్ చేసినా స్పందన లేదని, తాను మంత్రిగా ఉన్నప్పుడు అర్ధరాత్రి కూడా ప్రజల ఫోన్లు ఎత్తేవాడినని ఆయన గుర్తు చేసుకున్నారు.

వాస్తవ తెలంగాణ :

### ఎమ్మెల్యేల గోడు వినేవారు లేరు..

ప్రస్తుతం తన గోడు వినేవారే లేరని, అంతా డర్టీ పాలిటిక్స్ అని.. ప్రభుత్వం ఉందో లేదో అర్థం కావడం లేదన్నారు. నిధుల విషయంలో ఏమైనా అప్డేట్ ఉందా అని అధికారికి ఫోన్ చేయడం చర్చనీయాంశంగా మారింది. ఏం జరిగినా సరే.. చావైనా బతుకైనా సరే అని మొండిగా నిర్ణయం తీసుకుని ఇంటి నుంచి బయటకు వచ్చాను. నిధుల కోసం, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఫోన్ చేస్తే మంత్రులు ఎమ్మెల్యేల కాల్స్ ఎత్తడం లేదు. ప్రజల కోసం ఫోన్ చేసినా లిఫ్ట్ చేయకపోతే ఏం చేయాలి. ఇందులో నా వ్యక్తిగత ప్రయోజనాలు ఏమున్నాయి.

### ఏదో రోజు ప్రాణాలు పోవాల్సిందే..

సీనియర్ నేతను అయిన నా ఫోన్ కాల్స్ కూడా ఎత్తకపోతే ఏం చేయాలి. అడవిలో ఉంటే ఏమవుతుంది. ఏదో రోజు చావాల్సిందే. ఆ విషయంలో ఏ భయం లేదు. మా ఫోన్లు ఎత్తకపోతే ప్రభుత్వానికి ఏం చెబుతాం. ఎస్సైగారు ఎంతో విరక్తితో ఈ నిర్ణయం తీసుకుని ఇంటి నుంచి వచ్చాను. 5 ఏళ్లలో పట్టించుకోకపోతే తుమ్మ చెట్లు మెలుస్తాయి. తరువాత ఏం చేయలేం. త్వరగా బిల్లులు శాంక్షన్ చేసి నిధులు ఇచ్చి పనులు చేయాలి కానీ నిర్లక్ష్యం కనిపిస్తోంది' అంటూ పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్ అయ్యాయి. ఒకప్పుడు నిజామాబాద్ జిల్లాలో కీలక నేతగా ఉన్న పోచారం నేత నేడు నిధుల కోసం పడిగాపులు కాయడం, కనీసం మంత్రులు ఫోన్లు ఎత్తడం లేదని ఆవేదన వ్యక్తం చేయడం రేవంత్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతోంది. కాగా, మాజీ స్పీకర్, సీనియర్ లీడర్‌కు అవమానం జరిగిందని రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.



# సిద్ధాపూర్ వార్

## రిజర్వాయర్ వద్ద పోచారం బైటాయింపు

- నిధులిచ్చేదాకా ఇక్కడే ఉంటానని పంతం
- పనులు చేసినా నిధులివ్వడం లేదని ఆగ్రహం
- నిధుల కోసం 20 సార్లు సీఎం రేవంత్‌రెడ్డిని కలిశా
- అయినా ఫలితం లేదన్న మాజీ స్పీకర్

వాస్తవ తెలంగాణ : సిద్ధాపూర్ రిజర్వాయర్ పనులకు నిధుల మంజూరు విషయంలో జరుగుతున్న జాప్యాన్ని నిరసిస్తూ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి రిజర్వాయర్ వద్ద సోమవారం బైఠాయించారు. నిధులు విడుదల అయ్యేంత వరకు ఇక్కడే కూర్చుంటానని ఆయన భీష్మించారు.. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. నిధుల విడుదలతతో సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై మండిపడ్డారు. సిద్ధాపూర్ రిజర్వాయర్ కోసం నిధుల మంజూరు కోరుతూ మంత్రికి, సీఎంకు 20సార్లు చెప్పానని. అయినా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందో లేదో తెలియడం లేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ హయంలో జీవోలు వేగంగా జారీ, అమలు జరిగిపోయేవని గుర్తు చేశారు. తాను కూడా 20 ఏళ్లు మంత్రిగా పనిచేశానని, నాలాంటి వాళ్ల ఫోన్లు కూడా ఎత్తకపోతే ఇంకా ఈ రాజకీయాలు ఎందుకు అని అసహనం వ్యక్తం చేశారు. నేను ఏమైనా తమాషా కోసం ఫోన్లు చేస్తున్నానా? అని ప్రశ్నించారు. చేసిన పనులకు కూడా కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడం లేదన్నారు. కాగా అక్కడే బైఠాయించిన పోచారంను పోలీసు అధికారులు నచ్చ చెప్పి అక్కడ నుంచి ఇంటికి పంపారు.



# అప్పులు కడుతున్నాం అర్థం చేసుకోండి

## రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాలేదన్న టీపీసీసీ చీఫ్

### పోచారం ఆందోళనపై రియాక్ట్

కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాజీ మంత్రి, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ స్పందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పోచారం అర్థం చేసుకోవాలని కోరారు. బీఆర్ఎస్ పాలకులు లక్షల కోట్ల అప్పుచేసి వెళ్లారని, ప్రతినెలా 7వేల కోట్ల వాయిదాలు చెల్లిస్తున్నామని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలోనే నిధుల విడుదల ఆలస్యం అవుతుందని వివరణ ఇచ్చారు.

## జెడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల స్థల రక్షణకు పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ :న్యూస్** జెడ్‌పీహెచ్‌ఎస్ బాలుర పాఠశాల స్థలాన్ని పరిరక్షించేందుకు పూర్వ విద్యార్థుల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఏసీ కన్వీనర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, మనం చిన్నప్పుడు చదువుకున్న ఈ పాఠశాలను పూర్వ వైభవానికి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ ఉద్యమాన్ని అందరూ కలిసికట్టుగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ క్రమంలో ఏప్రిల్ 15న ఉదయం 10 గంటలకు ర్యాలీగా ఎమ్మార్వో కార్యాలయానికి చేరుకుని ధర్నా నిర్వహించాలని నిర్ణయించారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వంతుగా కనీసం పదిమందిని తీసుకువచ్చి ఉద్యమంలో పాల్గొనాలని, గ్రూపులో యాక్టివ్‌గా లేని వారిని సంప్రదించి చైతన్యపరచాలని, అలాగే ప్రజలను పెద్ద సంఖ్యలో భాగస్వామ్యం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మహిళా రిజర్వేషన్ బిల్లు పైన విలేకరుల సమావేశం నిర్వహించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి




**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :న్యూస్** సంగారెడ్డి జిల్లా కార్యాలయం లో మహిళా రిజర్వేషన్ బిల్ పైన ప్రెస్ మీట్ నిర్వహించిన సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి. ఈ సందర్భంగా మాట్లాడుతూ మన ఇళ్లలో కుటుంబాన్ని ముందుకు నడిపేది మహిళలే అలాంటి బాధ్యత, సమతుల్యత, ఓపిక ఉన్న మహిళలు పాలనలోకి వస్తే దేశం ఎంత స్థిరంగా సమర్థంగా నడుస్తుందో మనం ఊహించుకోవచ్చు. దశబ్దాలుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలు మాత్రమే వినిపించాయి కానీ అమలు చేయడానికి ధైర్యం చూపింది మాత్రం ఒక్క నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే .ఇది కేవలం చట్టం కాదు కోట్లాది మహిళలు ఆశల ప్రతిబింబం,వచ్చే సంవత్సరాలలో మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా పాలనలో భాగస్వాములుగా, నిలబెట్టడం మోదీ ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యం 33% రాజకీయ రిజర్వేషన్తో మహిళలు వాయిస్ నేరుగా చట్టసభల్లో వినిపించే రోజులు దగ్గరలోనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనా గౌడ్ గారు, తేజ, జోష్నా, కావ్య,ఇతర నాయకులు పాల్గొనడం జరిగింది.

## సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాల లో నిర్వహించిన సంతకాల సేకరణ



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ : న్యూస్** ప్రధానమంత్రి నరేంద్రమోదీ పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న 33% మహిళా రిజర్వేషన్ బిల్లు కు మద్దతుగా సంగారెడ్డి పట్టణంలోని తార డిగ్రీ కళాశాల లో నిర్వహించిన సంతకాల సేకరన కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జయశ్రీ అక్క తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు మీనాగౌడ్ , మహిళా మోర్చా నాయకులు కావ్య, జోష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## బీసీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించిన జగ్గారెడ్డి



**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ :న్యూస్** సంగారెడ్డి పట్టణంలోని వెలుగు ఆఫీస్ ప్రాంగణంలో నిర్మిస్తున్న బీసీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించిన జగ్గారెడ్డి. విద్యార్థినిలకు సౌకర్యంగా ఉండేలా గదులు, భవనం డిజైన్ ఉందని చెప్పిన జగ్గారెడ్డి. సంగారెడ్డి నియోజకవర్గంలో నిర్మించనున్న మిగతా హాస్టల్స్ కూడా ఇదే డిజైన్ తో కట్టాలని అధికారులకు సూచించిన జగ్గారెడ్డి. నిర్మాణంలో వున్న బీసీ గర్ల్స్ హాస్టల్ కు సంబంధించి ఇంకొన్ని నిధులు విడుదల కావాల్సి ఉందని జగ్గారెడ్డి దృష్టికి తెచ్చిన బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారి. బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి నిధులు విడుదలయ్యేలా చూస్తానన్న జగ్గారెడ్డి విద్యార్థినిల కోసం నిర్మించనున్న హాస్టల్ భవనాలను అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తేవాలని సమీక్షించిన అనంతరం, వెలుగు ఆఫీస్ ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న హాస్టల్ భవనం గదులను పరిశీలించిన జగ్గారెడ్డి.

## ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలి




**నర్సాపూర్ వాస్తవ తెలంగాణ :న్యూస్** పెండింగ్లో ఉన్న 5 డీఏలను వెంటనే ప్రకటించాలి, పిఆర్సి అమలు చేయాలి.ఖాఖీ నర్సాపూర్ టీఎస్ యుటిఎఫ్ 13 ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఈరోజు నర్సాపూర్ పట్టణంలోని రైతు వేదిక వద్ద టీఎస్ యుటిఎఫ్ ఉద్యమ పతావిష్కరణను టీఎస్ యుటిఎఫ్ నర్సాపూర్ మండల సీనియర్ నాయకులు ఆర్ .శేఖర్ గారిచేత పతావిష్కరణ చేయడం జరిగింది. మండల అధ్యక్షులు కె.రవి అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదులుగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు పద్మారావు,శ్రీనివాసరావు గారు హాజరై మాట్లాడుతూ 1974 ఆగస్టు 10వ తేదీన ప్రాంతాలు, క్యాడర్లు,మేనేజ్మెంట్లు, కులాలు, మతాల వారిగా ఉన్న సంఘాల అంతరాలను అధిగమించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులందరినీ సమైక్యపరిచి రాష్ట్రవ్యాప్తంగా ఒకే సంఘం ఉండాలనే దృఢ సంకల్పంతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ స్థాపన జరిగిందనీ ఉమ్మడి రాష్ట్రంలో 40 సంవత్సరాల కాలం పాటు తెలంగాణ రాష్ట్రంలో గత 12 సంవత్సరాలుగా పాఠశాల విద్యారంగ పరిరక్షణ కొరకు, ఉద్యోగ, ఉపాధ్యాయుల సంక్షేమం కొరకు స్వతంత్రంగాను, ఐక్యంగాను రాజీలేని సమరశీల పోరాటాలు చేస్తున్న ఏకైక సంఘం టీఎస్ యుటిఎఫ్ సంఘం అని వారు కొనియాడారు. అదేవిధంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో బలవంతపు రిటైర్మెంట్లు, పని గంటలు, పనిదినాలు పెంచుటకు వ్యతిరేకంగాను, రీగ్రూపింగ్ స్కేల్స్ సాధన, ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీమ్, అప్రెంటిస్ విధానం రద్దు, 2002 ఖాజ అన్ ట్రైన్ ద్వారా నియమకమైన స్పెషల్ విద్యా వాలంటీర్లకి పాత పెన్షన్ విధానం వర్తింపు, నోషనల్ ఇంక్రిమెంటు, మరియు 2009లో ఉపాధ్యాయులకు 32 వేల పదోన్నతులు ఇప్పించడంలోను ఉమ్మడి రాష్ట్రంలో యూటీఎఫ్ కృషి చేసిందని వారు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం ఖాఖీ గా ఉద్యోగులకు 30 శాతం ఫిట్మెంట్తో పిఆర్సి సాధన,2024లో పదోన్నతులు సాధించుకోవడం జరిగిందని అదేవిధంగా ఈ ప్రభుత్వం వారి మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను క్లియర్ చేయాలని, పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని బహిర్గతపరిచి 50 శాతంతో ఫిట్మెంట్ జూలై 1, 2023 నుండి అమలు చేయాలని, సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ బిల్లులన్నింటినీ క్లియర్ చేయాలని,

విద్యా కమిషన్ రిపోర్టులోని కొన్ని సిఫారసులు పాఠశాల పరిరక్షణకు మరియు ఉపాధ్యాయులకు వ్యతిరేకంగా నూతన జాతీయ విద్యా విధానం 2020కి అనుకూలంగానూ ఉన్నందున ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాతనే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని, ఉపాధ్యాయ అర్హత పరీక్ష.(ఙజు) సీనియర్ ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని, మోడల్ స్కూల్, గురుకుల ,కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలో క్రికెట్, క్యారమ్స్ ,చెస్, పరుగు పందెం ,షాట్ పుట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు వి.భీం లా నాయక్, నర్సాపూర్ మండల అధ్యక్షులు కె.రవి,ప్రధాన కార్యదర్శి గంగాధర్, జిల్లా కమిటీ సభ్యులు డాక్టర్ చక్రు నాయక్ ,రమేష్ రాజ్ ,చంద్ర శేఖర్ , మోహన్,అనీల్ ,అప్పల నాయుడు,సత్యనారాయణ,శ్రీహరి,రమేష్, బాల్ సింగ్ ,రవిరాజ్, వస్త్రం ,రాంబాబు, శ్రీహరి శంకర్ ,నాగరాజు, అవతారం, గుంపు స్వామి, ప్రసాదరావు, తిరుపతిరావు, శ్రీనివాసరావు, వైద రవి తదితరులు పాల్గొన్నారు .

## పలుగు మీద పోచమ్మను దర్శించుకున్న అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ పూర్ వాస్తవ తెలంగాణ : న్యూస్** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం హత్నూర మండలం షెర్కాన్ పల్లి గ్రామ పరిధిలో గల పలుగు పోచమ్మ అమ్మవారిని కుటుంబ సభ్యులతో దర్శించుకొని ఓడి బియ్యం పోసి పూజలు నిర్వహించిన అమీన్ పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పలుగు మీద పోచమ్మ అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు.

